


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 29 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం గురువారం 11 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 29 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 11 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

### 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు..

## రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- చంద్రబాబు, లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- రాష్ట్రంలో 26 లక్షల ఉద్యోగావకాశాల కల్పన
- పెట్టుబడుల ఆకర్షణలో నారా లోకేశ్ ది కీలకపాత్ర అని కాలవ వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని, తద్వారా 26 లక్షల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు తెలిపారు.

వివరాలు 2లో..

### ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష...

# సేకరణ పెరగడంపై సంతృప్తి

- ధాన్యం కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- గత ఏడాదితో పోలిస్తే 32 శాతం పెరిగిన ధాన్యం సేకరణ
- ఇప్పటివరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు రూ.4085 కోట్ల చెల్లింపులు
- ఈ ఏడాది 50.75 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధాన్యం కొనుగోళ్లు 32 శాతం పెరిగాయని, రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో ఇప్పటివరకు 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,606 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యార్థం ఈ కేంద్రాల్లో 7.89 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతులకు రూ.4,085 కోట్లు చెల్లించినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు. వేగంగా చెల్లింపులు జరపడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఏడాది మొత్తం 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించు కున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావే శంలో వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నా దెండ్ల మనోహర్ తో పాటు వ్యవసాయ, పౌరసం ఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

### జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

- పరకామణి చోరీ చిన్నదన్న జగన్ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ ఫైర్
- వైసీపీ హయాంలో తిరుమలలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ
- హిందువులు మెజారిటీ వర్గం అనడం ఒక భ్రమ అని పవన్ వ్యాఖ్య
- అన్ని మతాలకూ చట్టం సమానంగా వర్తించాలని స్పష్టీకరణ

వివరాలు 2లో..

### మోదీ, రాహుల్ గాంధీ మధ్య

# 88 నిమిషాల భేటీ

- సీఐసీ, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా



పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల

వివరాలు 2లో..

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స
- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని

వివరాలు 2లో..

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

### రాహుల్ పై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

- లోక్‌సభలో అమిత్ షా, రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం
- మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదని రాహుల్‌కు స్పష్టం చేసిన షా
- ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ
- చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు పోతాయనేదే విపక్షాల భయమని విమర్శ
- గతంలో కాంగ్రెస్ ప్రధానులూ ఇలాంటి సవరణలు చేశారని గుర్తు చేసిన షా



పెన్ పవర్ డెస్క్: లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందించారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించుకుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా

వివరాలు 2లో..



## మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- ప్రజలు మెచ్చేలా పాలన సాగాలని అధికారులకు సీఎం ఆదేశం
- అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించాలని సూచన
- ప్రజలపై భారం వేయం, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టీకరణ
- గత ప్రభుత్వ నిర్వాకంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ఆవేదన
- రాష్ట్రంలోకి గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీలు వస్తున్నాయని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో..

### తిరుమల పరకామణి చోరీ కేసులో

## హైకోర్టు కీలక ఆదేశాలు

- కేసు దర్యాప్తునకు సీఐడీ, ఏసీబీకి గ్రీన్ సిగ్నల్
- నిందితుడి ఆస్తులు, లోక్ అదాలత్ రాజీపై విచారణకు ఆదేశం
- అప్పటి టీటీడీ అధికారి పోస్టుమార్టం నివేదిక సమర్పించాలని సూచన



పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది.

వివరాలు 2లో..

### అమరావతిలో మరో కదలిక..

### రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్



- అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు కదలిక
- వడ్డమాను గ్రామంలో భూములిచ్చేందుకు రైతుల అంగీకారం
- మంత్రికి పాసుపుస్తకాల అందజేత

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో కీలక ముందడుగు పడింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు తుళ్లూరు

వివరాలు 2లో..

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు
- 'మీ డబ్బు మీ హక్కు' పేరుతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం
- రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మీ డబ్బును సులభంగా తెలుసుకునే అవకాశం
- క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమన్న ప్రధాని




పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2లో..

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్



- విజయవాడలో పర్యటించిన జగన్
- అనారోగ్యంతో బాధపడుతున్న జమలపూర్ణమ్మ
- పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జగన్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బుధవారం విజయవా డలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పార్టీ సీనియర్ మహిళా నేత, ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ తిప్పరమల్లి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కేంద్రం నుంచి గట్టిగా లాగేస్తున్న చంద్రబాబు.. ఇదే సీఎం స్పెషల్!

కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన నిధులలో సగభాగం కేంద్రం నుంచి తీసుకువస్తూ సీఎం చంద్రబాబు సమర్థంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సొంతంగా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వెచ్చించలేని పరిస్థితుల్లో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసి గరిష్టంగా లబ్ధి పొందుతున్నారని చెబుతున్నారు. ఈ విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ విఫలమయ్యారని, కానీ సీఎం చంద్రబాబు తన అనుభవంతో పలు కేంద్ర పథకాలను రాష్ట్రంలో విరివిగా అమలు చేసి అభివృద్ధితోపాటు నిధుల కొరతను అధిగమిస్తున్నారని అంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వాడుకోలేకపోయిందని విమర్శలు ఎదుర్కొంది. అదే సమయంలో కేంద్ర నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపించాయి. దీంతో పలు కేంద్ర పథకాలకు నిధుల విడుదలను కేంద్రం నిలిపేసింది. ప్రధానంగా పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఇతర అకౌంట్లకు మళ్లించడాన్ని కేంద్రం సీరియస్ గా తీసుకుంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కేంద్రమే నేరుగా పంచాయతీల అకౌంట్లకు నిధులు జమ చేయడం ప్రారంభించిందని గుర్తు చేస్తున్నారు.

ఇలా పంచాయతీలే కాకుండా దాదాపు 130కి పైగా కేంద్ర పథకాలను వాడుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్ది కేంద్రం నుంచి భారీగా నిధులు తెచ్చుకోవాలని ఆయన అధికారులను పదేపదే అప్రమత్తం చేస్తున్నారు. ఫలితంగా ఇటీవల పంచాయతీరాజ్ శాఖకు భారీగా నిధులు వచ్చాయని అంటున్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శిక్షణకు కేంద్రం సూచనలు చేసింది. గత ప్రభుత్వంలో ఈ శిక్షణను పట్టించుకోకపోవడంతో స్థానిక సంస్థలకు కేంద్రం నిధుల విడుదలను ఆపేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను అప్రమత్తం చేయడంతో వెంటనే శిక్షణ కార్యక్రమాలు మొదలుపెట్టారు.

ఇలా 18 నెలల్లోనే 1.36 లక్షల మందికి శిక్షణ ఇవ్వడంతో రాష్ట్రం 24వ స్థానం నుంచి తొలిస్థానానికి ఎగబాకింది. దీంతో కేంద్రం నుంచి రాష్ట్రం వాటా నిధుల విడుదలకు మార్గం సుగమమైందని అంటున్నారు. అదేవిధంగా పూర్వోదయ పథకాన్ని కూడా గత ప్రభుత్వం వాడుకోలేకపోయిందని అంటున్నారు. ప్రస్తుతం ఈ పథకంపై ఫోకస్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కేంద్రం నుంచి రూ.40 వేల కోట్ల నిధులు సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఈ నిధులతో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే సూచించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం సూచించారు. ఈ డబ్బు అంతా కేంద్రమే ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ లబ్ధి జరుగుతుందని అంటున్నారు. గత ప్రభుత్వం ఇలాంటి పథకాలను సమర్థంగా వాడుకోలేకపోవడంతో అభివృద్ధిని విస్మరించిందనే అపవాదును మూటగట్టుకుందని విశ్లేషిస్తున్నారు. జల జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ ఇలా చాలా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి కేంద్రం నుంచి భారీగా నిధులు సేకరిస్తున్నారని అంటున్నారు.

# మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందించేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానంగా వర్తిస్తుందని ఉద్ఘాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు. ఇటీవల పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ వస్త్రాలు సరఫరా చేసిన కుంభకోణం వెలుగులోకి వచ్చిందని గుర్తుచేశారు. తిరుమలలో జరిగిన అన్ని అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు.

ఈ సందర్భంగా హిందూ సమాజంపై జరుగుతున్న వివక్ష గురించి ఆయన ప్రస్తావించారు. "హిందువులు మెజారిటీ అనడం ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా హిందువులు విడిపోయి ఉన్నారు" అని పవన్ వ్యాఖ్యానించారు. హిందూత్వంపై విమర్శలు వస్తే సెక్యులరిజం అంటారని, అదే ఇతర మతాలపై వ్యాఖ్యలు చేస్తే ఆయా మతాల వారంతా ఏకమవుతారని అన్నారు.

తమిళనాడులో ఓ న్యాయమూర్తి హిందూ సమాజ హక్కులను కాపాడేలా తీర్పు ఇస్తే, డీఎంకే ప్రభుత్వం ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడాన్ని పవన్ తప్పుబట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, అన్ని ఆలయాలను దాని పరిధిలోకి తీసుకురావాలని ఆయన తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

# 18 నెలల్లో రూ.25 లక్షల కోట్లు.. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో దేశ, విదేశీ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకొస్తున్నాయి. చంద్రబాబు ఆర్థిక శాస్త్రంలో నిష్ణాతులు కాగా, ఆయన అనుభవం రాష్ట్రానికి శ్రీరామరక్షగా మారింది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సైతం పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరిగాయి. అనేక పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 26 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

### పెట్టుబడుల ఆకర్షణలో లోకేశ్ కృషి అమోఘం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ కీలకపాత్ర పోషిస్తున్నారని కాలవ కొనియాడారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగా లోకేశ్ విద్యాశాఖలో సంస్కరణలు తెస్తూనే, పారిశ్రామికవేత్తలను కలిసేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వారికి వివరిస్తూ, వారిలో భరోసా కల్పిస్తున్నారు. ఆయన కృషితోనే విశాఖ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలుస్తున్నాయి" అని తెలిపారు. జగన్ అసమర్థ పాలనలో 24 శాతానికి చేరిన నిరుద్యోగిత రేటు, నేడు పారిశ్రామికాభివృద్ధి కారణంగా 8.2 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

### రెన్యూవబుల్ హబ్‌గా రాయలసీమ

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఆ ప్రాంతం రిన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా వెలిగిపోతోందని కాలవ శ్రీనివాసులు అన్నారు. "గతంలో చంద్రబాబు అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొస్తే, దాని అనుబంధ సంస్థలను జగన్ ప్రభుత్వం తరిమికొట్టింది. కానీ నేడు రెన్యూ, చింతా వంటి సంస్థలతో రాయలసీమ పారిశ్రామికంగా పురోగమిస్తోంది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామికవాడల అభివృద్ధికి కేంద్రం సహకారంతో రూ.4,900 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక దాదాపు 4 వేల మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.

"జగన్ అరాచక పాలనను ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు నాయకత్వం, పవన్ కల్యాణ్ నిబద్ధత, ప్రధాని మోదీ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను ఆపలేరు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మాట ఇచ్చాం... విద్యుత్ ఛార్జీలు పెంచం

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.

### విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం

ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు.. ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

- మొదటి పేజి తరువాయి

'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు. దేశంలోని బ్యాంకుల్లో రూ. 78 వేల కోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ. 9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు.

గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ప్రజలకు వారి ప్రాంతీయ భాషల్లోనే అవగాహన కల్పిస్తున్నామని, సందేహాలను నివృత్తి చేస్తున్నామని చెప్పారు. పాత బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో తమకు తెలియని డబ్బులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ప్రజలకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన 'ఉద్గమ్' పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

## అమరావతిలో మరో కదలిక.. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వడ్డమాను రైతుల గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

మండలం వడ్డమాను గ్రామ రైతులు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. అయితే, కౌలు ప్యాకేజీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి ఈరోజు వడ్డమాను గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు తమ అంగీకారాన్ని తెలుపుతూ, గుర్తుగా ముగ్గురు రైతులు తమ పాసు పుస్తకాలను మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ, రాజధాని పరిధిలోని ఏడు గ్రామాల్లో ఇంకా 16,666 ఎకరాలకు పైగా భూమిని సమీకరించాల్సి ఉందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో రైతుల సలహాలు, సూచనలతోనే భూ సమీకరణ విధానాన్ని రూపొందించామని, ఇప్పుడు కూడా వారితో చర్చించి, వారి నిర్ణయాల ప్రకారమే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులు, ఇతర కారణాల వల్ల రాజధాని పనుల్లో జాప్యం జరిగిందని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని రైతులు కోరగా, వాటిని వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజధానిలోని 29 గ్రామాలను అభివృద్ధి చేయడానికి రూ.900 కోట్లు అవసరమని, తొలి దశలో భాగంగా ఆరు నెలల్లో తొమ్మిది గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఆదేశాలు జారీ చేశామని వివరించారు. రైతులు కోరిన విధంగా వడ్డమాను గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు.

## మీరు నాకు చెప్పొద్దు.. నా అనుభవం 30 ఏళ్లు!

- మొదటి పేజి తరువాయి

తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ూ×=%)పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల జాబితా నుంచి మరణించిన వారిని, విదేశీ పౌరులను తొలగించడం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని స్పష్టం చేశారు. "చట్టవిరుద్ధ వలసదారులు ఎన్నికల్లో పాల్గొనాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 1952 నుంచి 2004 వరకు అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే ఓటర్ల జాబితా సవరణలు జరిగాయని గుర్తుచేశారు. "జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఎవరూ దీనిని వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడెందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు?" అని నిలదీశారు. నాలుగు నెలలుగా ఏకపక్ష అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తమకు మద్దతిచ్చే చట్టవిరుద్ధ వలసదారుల ఓట్లు తొలగిపోతాయనే భయంతోనే విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని అమిత్ షా విమర్శించారు.

## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది. అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్

- మొదటి పేజి తరువాయి

జమలపూర్ణమ్మను ఆయన పరామర్శించారు.

నగరంలోని కేదారేశ్వరపేటలో ఉన్న జమలపూర్ణమ్మ నివాసానికి వెళ్లిన జగన్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని స్థానిక పార్టీ నాయకులను ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. తమ నేతను చూసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య 88 నిమిషాల భేటీ

- మొదటి పేజి తరువాయి

సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు. నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది. అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతంలో ఇలాంటి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు తెలపడం సాధారణమే అయినా, ఈసారి భేటీ సుదీర్ఘంగా జరగడమే చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్‌లో సీఐసీతో సహా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. కమిషన్‌లో దాదాపు 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

# ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు.

గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరావుకు అభినందనలు

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 10:**వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా నియమితులైన మండలంలోని పెదపల్లకు చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావును ఎంపిడివో ఏ రాజు మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సిబ్బంది బుధవారం అభినందించి సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏవో మెహర్ ప్రకాశ్, సతీష్, వల్లీ తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## ఈతకోట పాంచాల రేవు అధ్వాన స్థితి..

గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్10:** ఈతకోట గ్రామంలో పూర్వం నుండి ఆచారాల పరంగా కీలకంగా ఉన్న పాంచాల రేవు పూర్తిగా పాడైపోవడంతో గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. చిన్న చెరువు గట్టు వద్ద ఉన్న ఈ రేవు చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురై అద్వాన స్థితిలో మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రేవు వద్ద ఉన్న చేతి పంపు కూడా బాగా దెబ్బతిని, చుట్టుపక్కల ప్రాంతం అస్వచ్ఛరేగా మారిపోయిందని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే రుద్రభూమిలో పండించిన అనంతరం స్నాన్నాలు ఆచరించే ప్రధాన స్థలం ఇదే కావడంతో ప్రజలు బీభత్స పరిస్థితుల్లో కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందని వారు తెలిపారు.

అలాగే పేదకార్యాలు, పుణ్యస్త్రీ ముత్తైదువులు నిర్వహించే సంప్రదాయ కార్యక్రమాలు కూడా ఈ రేవు వద్దే జరుగుతాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీలు, వ ృద్ధులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.పాతకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న ఈ రేవు వద్ద కనీస సౌకర్యాలూ లేకపోవడం, చెరువు గట్టు దిగజారిపోవడం, నీరు నిలిచిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు దీనిపై వెంటనే స్పందించి పాంచాల రేవును పునర్నిర్మాణం చేసి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకినాడ పోర్టు-అన్నవరం జాతీయ రహదారి

# భూసేకరణను వేగవంతం చేయండి




జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 10:**కాకినాడ పోర్టును జాతీయ రహదారులతో అనుసంధానం చేసే కీలక ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.షణ్మోహన్ అధికారులకు ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి ఆయన రెవెన్యూ, కెఎస్ఈజెడ్, నేషనల్ హైవేస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వాకలపుడి - అన్నవరం మధ్య నిర్మించిన జాతీయ రహదారికి అవసరమైన భూ సేకరణ పురోగతి, అలాగే కాకినాడ సెజ్ పరిధిలో భూములను రైతుల పేర్లకు బదిలీ చేసే కార్యక్రమంపై అధికారులు కలెక్టర్‌కు వివరాలు సమర్పించారు.కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ,

భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, దీనికి సంబంధించి ప్రతి దశలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే యూ.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్ఈజెడ్ లిమిటెడ్ కింద ప్రత్యామ్నాయ భూమిగా 259.040 ఎకరాలు, రైతులు వదిలేసిన భూమిగా 930.176 ఎకరాలు కలిపి మొత్తం 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సిన భూములు ఉన్నాయని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ భూముల రిజిస్ట్రేషన్‌పై స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. కాబట్టి భూముల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయడానికి రెవెన్యూ, కెఎస్ఈజెడ్, ఎన్.హెచ్ శాఖలు పరస్పర సమన్వయం సాధించాలని ఆదేశించారు. సెజ్ భూముల బదిలీ ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, ఆర్డీవోలు ఎస్. మల్లిబాబు, కె. శ్రీరమణి, ఎస్ఈజెడ్ ఎస్డీసీ ఎన్. శ్రీధర్, కాకినాడ సెజ్ జీఎం ఎం. శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ యథావిధిగానే కొనసాగుతుంది - సీఎం హామీ



**రామచంద్రపురం/అమరావతి, పెన్ పవర్,డిసెంబర్ 10:** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, డీఎస్పీ కార్యాలయం యథాతథంగా రామచంద్రపురం కేంద్రంగానే కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో బుధవారం అమరావతిలో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు.రామచంద్రపురం నియోజకవర్గ పరిస్థితిని వివరించిన మంత్రి సుభాష్‌కు సీఎంను స్పందిస్తూ%ొ% రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాల విషయమై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవి ఎటువంటి మార్పులు లేకుండా అక్కడికక్కడే కొనసాగుతాయని చంద్రబాబు హామీ ఇచ్చారు. రామచంద్ర పురం నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయిస్తామని కూడా సీఎం తెలిపారు. ఈ స్పష్టమైన హామీ ఇవ్వడంతో మంత్రి సుభాష్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, పరిపాలన యథావిధిగా కొనసాగుతుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.అంతేకాక రైతుల సమస్యలపై మాట్లాడుతూ వారి అభీష్టానుసారం ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాలను 50 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసే అవకాశం కల్పించామని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మద్దతు ధర అమలు, రైస్ మిల్లర్లపై అవసరమైన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని మంత్రి చెప్పారు.రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ విషయంలో ప్రజలు అపోహలకు లోనవ్వరాదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు.

## రూ. లక్షలు వెచ్చించి మూలనపడేసి..!




గ్రామ సచివాలయాలకు అందని ఏపీ ఫైబర్ సేవలు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** గ్రామాల్లో సచివాలయాల ద్వారా అంతర్జాల సదుపాయం అందించాలనే ఆలోచనతో గత ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసింది ఇందుకు అవసరమైన పరికరాలను సచివాలయాలు పంచాయితీ కార్యాలయాల్లో అమర్చారు. దీనికోసం ఒక్కోచోట రూ.2 లక్షల మేర ఖర్చయినట్లు అంచనా అంతా బాగున్నా నిర్వహణ గాలికొదిలేయడంతో పరిస్థితి మొదటికొచ్చింది పరికరాలు మూలకు చేరి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి దీంతో సిబ్బంది ప్రైవేట్ కంప్యూటర్ సెంటర్లు చరవాణుల ద్వారా పనులు చేయాల్సి వస్తోంది. సీతానగరం మండలంలోని 21 గ్రామ సచివాలయాలు ఉన్నాయి వీటిలో పలు కార్యాలయాల్లో అంతర్జాల సమస్యలు ఉన్నాయి సచివాలయాల్లో ఉపయోగం లేకుండా మూలన పడ్డాయి. సచివాలయం ద్వారా అందించాల్సిన సేవలు అంతర్జాల సదుపాయం అరకొరగా ఉండడంతో డిజిటల్ సహాయకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ పాలనలోనూ ఇదే సమస్య ఎదురవుతోంది చరవాణుల ద్వారా అంతర్జాల సౌకర్యాన్ని హాట్ స్పాట్ ద్వారా కంప్యూటర్కు కనెక్షన్ చేసి సేవలందించాల్సి వస్తోందని సిబ్బంది చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు గృహాలకు వీటి ద్వారా సేవలు అందించాలని భావించిన సాధ్యపడలేదు పాలకులు దృష్టి సారించి వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జనవరి 25న మాదిగ ఆత్మీయ కలయిక విజయవంతం చేద్దాం...



ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ

**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 10:**రావులపాలెం ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో కొత్తపేట నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. జనవరి 25న డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగల ఆత్మీయ కలయికను జరిపే ఏర్పాట్లపై చర్చ జరిగింది. ప్రధాన అతిథిగా పద్మశ్రీ మంద క ృష? మాదిగ విచ్చేయనున్నారని సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జ్ కాపా నాగరాజు, మండల, జిల్లా సీనియర్ నాయకులు, అలాగే తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో మాదిగ జాతి ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలను కలిపి, జనవరి 25న జరగనున్న ఆత్మీయ కలయిక విజయవంతం కావాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థిని గర్భధారణ ఘటనపై సమగ్ర విచారణ



రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 10 :** పదవ తరగతి విద్యార్థిని గర్భధారణ ఘటనపై సమగ్ర విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏపీ ఎస్టి కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి అన్నారు. బుధవారం అంకన్న గూడెం గిరిజన ఆశ్రమ బాలికల వసతిగ ృహాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థుల వసతి సౌకర్యాలు, భద్రత చర్యలు, బోధన నాణ్యత పై విస్త ృతంగా పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు .చదువుల ఒత్తిడి, ఆహార నాణ్యత, ఆరోగ్య సేవలు కౌన్సిలింగ్ సపోర్ట్ వంటి అంశాలపై విద్యార్థులు చెప్పిన విషయాలను నమోదు చేశారు. పాఠశాలలో భద్రత చర్యలను మరింత కఠిన తరం చేయాలని అన్నారు. అమ్మాయిలకు ప్రత్యేక కౌన్సిలర్ నియామకం చేపట్టాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ బలోపేతం చేయాలని అన్నారు. గర్భధారణ దాల్చిన విద్యార్థిని అత్యంత సున్నితంగా ,చట్టపరమైన మార్గాల్లో పరిశీలించాలని అన్నారు.

## ప్రో ట్రేలు మీడియా ప్రెస్సింగ్ కిట్టు పంపిణీ

**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,డిసెంబర్ 10:** వర్జీనియా పొగాకులో సాంకేతిక వినియోగంతో అధిక దిగుబడులు సాధించవచ్చని సిటిఆర్ఐ హెడ్ డాక్టరు వైవి సుబ్బయ్య సూచించారు. బుధవారం జీలుగుమిల్లిలో సిటిఆర్ఐ వద్ద ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక లో భాగంగా రైతులకు ప్రో ట్రేలు, మీడియా ప్రెస్సింగ్ కిట్టు లు ఉచితంగా పంపిణీ చేశారు. సందర్భేగా ఆయన మాట్లాడుతూ సాగులో అధిక దిగుబడికి ఉత్తమ నాణ్యతకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. పొగాకు రైతుల ఆదాయం పెంపొందించడానికి అనునిత్యం శాస్త్రవేత్తలు పరిశోధనాలకు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి రమేష్, ఏ ప్రభు, జి శ్రీనివాసరావు, సుధాకర్ బాబు, అన్నపూర?, దుర్గారావు , శ్రీనివాసరావు, వీరభద్రరావు ,ఏసురత్నం, మరియు రైతులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేదలకు భారమే: చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, పెన్ పవర్ డిసెంబర్ 10:**రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో కూటమి ప్రభుత్వం పేదల వైద్య హక్కును హరిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మండిపడ్డారు. జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు ఆహ్వానించినట్లు స్పందించారని తెలిపారు. 17వ తేదీన ఈ సంతకాల ప్రతులను పార్టీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గవర్నర్‌కు అందజేస్తామని చెప్పారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.చంద్రబాబు అంటే మోసం%ౌ% సత్యానందరావు అంటే దోపిడీ" అంటూ జగ్గిరెడ్డి వ్యంగ్యంగా విమర్శించారు.

ఎవరో చేసిన పనికి క్రెడిట్ దొబ్బేసే నైజం చంద్రబాబు మరియు కూటమి నాయకులదేనని దుయ్యబట్టారు.20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎంపీడీవోలకు,డి ఎల్ డి ఓ పదోన్నతులు కల్పించిన ఘనత వైఎస్ జగన్‌దేనని, దానిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రెడిట్ కోసం ప్రయత్నించడం హాస్యాస్పదమని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేకపోయిందని, సెట్టింగులు, అసత్య ప్రచారాలు, దోపిడీలు, కక్ష రాజకీయాలు తప్ప ఏమీ చేయలేదని ఆరోపించారు. తల్లికి వందనం పేరిట అరకొర కార్యక్రమం చేసి చేతులు దులుపుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు.

జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ

కొత్తపేటలో వైసీపీ ఓడిపోతుందని చెప్పే వారు ముందుగా తమ హయాంలో జరిగిన దోపిడీలను గుర్తు చేసుకోవాలని సూచించారు. "ఇది సోషల్ మీడియా కాలం%ౌ% దోపిడీ ఎంత దాచినా దాగదు" అని హెచ్చరించారు. అధికారంలో ఎవరు ఉంటారో ప్రజలే నిర?యిస్తారని స్పష్టం చేశారు.

వాడపల్లి దేవస్థానంలో హుండీ లెక్కింపు సమయంలో టీడీపీ నాయకుడు డబ్బు చోరీ చేసి దొరికినా చర్యలు తీసుకోలేదని, ఆలయంలో జరిగిన అపచారాలు టీడీపీ హయాంలోనే పెరిగిపోయాయని ఆరోపించారు.

18 నెలల్లోనే ప్రజలు కళ్లుతెరిచారు%ౌ% మళ్లీ వైసీపీనే అధికారంలోకి తీసుకువస్తారు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థి సాత్విక్‌కు రాష్ట్ర స్థాయి స్వర్ణం

జాతీయ పోటీలకు అర్హత



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 10 :**

పల్నాడులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎస్‌జీ ఎఫ్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లో చంద్రం పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి సాత్విక్ స్వర్ణ పతకం సాధించి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. తన అద్భుత ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిసిన సాత్విక్, రాబోయే జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక కావడం విశేషం.సాత్విక్ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుగు వెంకటరావు సంతోషం వ్యక్తం చేస్తూ,"మన పాఠశాలకు ఇది గొప్ప గౌరవం. సాత్విక్ కృషి, నియమం ఫలిం చింది. జాతీయ స్థాయిలో కూడా అతడు విజయం సాధిస్తాడనే నమ్మకం ఉంది" అని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు సాత్విక్‌ను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు లలిత్ కుమార్ మాట్లాడుతూ, "సాత్విక్ జాతీయ స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తాడని ఆశిస్తున్నాం" అన్నారు.

ప్రాంత ప్రజలు కూడా సాత్విక్ విజయాన్ని శ్లాఘిస్తూ తమ ఆశీస్సులు అందించారు.

## భీమిలిలో కోటి సంతకాల ర్యాలీ కి ప్రతిభావంతమైన ప్రజామద్దతు

* జిల్లా కేంద్రానికి పత్రాలను అందజేసిన చిన్న శ్రీను



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 10 :**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరే కంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన లిలి'కోటిసంతకాలు సహకరణ కార్యక్ర మం'లో భాగంగా భీమిలి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాలను అధికారికంగా జిల్లా కేంద్రానికి పంపించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని భీమిలిలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి ని యోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను తన కుమార్తె సిరిసహస్ర సిరిమ్మ తో కలిసి పత్రికా సమావేశం నిర్వహిం చారు.తదుపరి, తగరపువలస అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వైయస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రజలు ఇచ్చిన మద్దతుతో సేకరించిన సంతకాల పత్రాలను అక్కడినుంచి జిల్లా కేంద్రానికి తరలించారు. ర్యాలీలో నియోజకవర్గం పరిధిలోని పార్టీ %ాజుజ% సభ్యులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ కమిటీలలో హోదాదా రులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకే మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణ కుట్ర.

* వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 10**: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకే కూటమి ప్రభుత్వం కుట్ర పన్నడమే కాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి,జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేపట్టిందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆరోపించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణపై ముద్రగడ నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.

నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడగిరి బాబు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం రౌతులపూడి, మండలాలు ఏలేశ్వరం పట్టణంతోపాటు సుమారు 58 వేల 410 సంతకాలు సేకరించామన్నారు.

సేకరించిన సంతకాలను మండల కన్వీనర్ ల సమక్షంలో కాకినాడ జిల్లా పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా పరిపాలన సాగిస్తుందని విమర్శించారు.

దానిలో భాగంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.కోటి సంతకాల సేకరణకు సహకరించిన వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు ముద్రగడ గిరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సేకరించిన సంతకాలు తరలించే వాహనానికి మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురాం, తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి. రాష్ట్ర వైసిపి యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవిందు, జెడ్పిటిసిలు గొల్లు చినదివాణం, బెహరా దొరబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడాల వెంకటరత్నం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, మండలాలతో పాటు ఏలేశ్వరం రూరల్ మండలం వైసిపి అధ్యక్షులు రామిశెట్టి నాని, గొల్లపల్లి సురేష్, నరాల శ్రీను, సిహెచ్ సత్యన్నారాయణ,శిగడం వెంకటేశ్వరరావు,తోపాటు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మీరు అందించిన వార్త కథనాన్ని సంక్షిప్తంగా, శైలి కాపాడుతూ, మరింత వ్యవస్థబద్ధంగా కావాలనుకుంటే - ఇక్కడ ఒక సరిచేయబడిన, పత్రికా శైలిలో రూపొందించిన వెర్షన్ అందిస్తున్నాను:**

పశ్చిమగోదావరి జిల్లా పోలీసు కార్యాలయం, భీమవరం

పెన్ పవర్ స్టేట్ బ్యూరో భీమవరం నవంబర్ 10

ఫిట్ ఇండియా కార్యక్రమం లో భాగంగా పోలీస్ క్రికెట్ లీగ్ ఘన ముగింపు

ఫైనల్‌లో ఎస్పీ ఎలెవన్ టీమ్ విజయం



ఫిట్ ఇండియా కార్యక్రమం పరిధిలో పశ్చిమగోదావరి జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ క్రికెట్ లీగ్ పోటీలు బుధవారం భీమవరం డి.ఎన్.ఆర్. కళాశాల క్రికెట్ మైదానంలో విజయవంతంగా ముగిశాయి. సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం మరియు జట్టు ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో జరిగిన ఈ పోటీలు అపూర్వ స్పందనను రాబట్టాయి.

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల ప్రతినిధులతో ఏర్పడిన జట్లు స్ఫూర్తిదాయకంగా పోటీపడి, ప్రేక్షకులను ఆకట్టుకునే ఆటతీరును ప్రదర్శించాయి. ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారి ఆధ్వర్యంలోని ఎస్పీ ఎలెవన్ టీమ్, తాడేపల్లిగూడెం సబ్‌డివిజన్ టీమ్పై అదుతే విజయాన్ని సాధించింది.

మ్యాచ్ అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు మాట్లాడుతూ:

"పోలీసు సంక్షేమం అంటే కేవలం విధులకే సంబంధించిన సౌకర్యాలు మాత్రమే కాదు. ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించడమూ అంతే ముఖ్యం. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించడమే కాకుండా నాయకత్వం, పరస్పర గౌరవం, జట్టు భావనలను పెంపొందిస్తాయి. ఇవి చివరగా ప్రజలకు మరింత మెరుగైన, స్నేహపూర్వకమైన సేవలను అందించేందుకు దోహదపడతాయి."

అలాగే ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌తో పాటు ఇతర క్రీడా విభాగాల ద్వారా కూడా ఆరోగ్య అవగాహన పెంపొందించే కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు గారు, నర్సాపురం డీఎస్పీ శ్రీమతి జి. శ్రీ వేద గారు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ గారు, ఏఆర్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. వెంకట్రావు గారు, భీమవరం టూ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. కాళీచరణ్ గారు, రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. శ్రీనివాసరావు గారు, తాడేపల్లిగూడెం టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆది ప్రసాదు గారు, పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆర్. విజయ్‌కుమార్ గారు మరియు పలువురు జిల్లా పోలీసులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆల్ఫ్రెడ్ నోబెల్ ను విద్యార్థులు మార్గదర్శకంగా తీసుకోవాలి: డాక్టర్ డి. సునీత.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 10**: ప్రముఖ స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ ను విద్యార్థులు మార్గదర్శకంగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీత అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో నోబెల్ డే దినోత్సవ సందర్భంగా రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో బుధవారం నోబెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ ఒక స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త అని , ఇంజనీర్, విజ్ఞాన శాస్త్రంలో అనేక నూతన అంశాలను ఆవిష్కరణ చేసిన శాస్త్రవేత్త అన్నారు. వ్యాపారవేత్తగా ,డైనమైట్‌ను కనుగొనడం ద్వారా ప్రసిద్ధి చెందారని తెలిపారు.తన సంపదతో మానవాళికి గొప్ప సేవ చేసిన వారికి ఇచ్చే నోబెల్ బహుమతులను స్థాపించారని ,ఆయన వీలునామా ద్వారా ఈ బహుమతులు 1895లో ప్రారంభమయ్యాయి తెలిపారు. ఇవి శాంతి, సాహిత్యం, వైద్యం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఆర్థికశాస్త్ర రంగాలలో ఇవ్వబడతాయయని పేర్కొన్నారు. అలాగే ఆల్ఫ్రెడ్ నోబెల్ జీవిత చరిత్ర ఆవిస్కరణలు విపులంగా విద్యార్థులకు వివరించారు. 2025 సంవత్సరానికి సంబంధించిన నోబెల్ బహుమతుల పొందిన వ్యక్తుల పరిశోదనల గూర్చి విద్యార్డులకు విపులంగా వివరించారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ ఆర్ఆర్‌సి కో-ఆర్డినేటర్ డా. ఎస్కే మదీనా, అధ్యాపకులు వి రామ రావు , కె. సురేష్. డా. శివప్రసాద్. వీరభద్ర రావు, శ్రీ లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన , పుష్పా , సతీష్ అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజక వర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల నిర్వహణ పనులు



ఏలూరు డిసెంబర్ 10 పెన్‌పవర్ : దెందులూరు నియోజక వర్గంలో శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చి,నూతన రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు రహదారులు భవనాల శాఖ ఏలూరు సెక్షన్ ఇంజనీర్ ఎం.శేషుకుమార్ తెలిపారు.

దెందులూరు మండలంలో :

దెందులూరు మండలంలో 60 కిలోమీటర్ల మేర ఉన్న ఆర్ అండ్ బి రోడ్ల నిర్వహణ,మరమ్మతు పనులు వేగంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు.పనుల్లో భాగంగా జోగన్నపాలెం రోడ్‌కు ప్యాచ్ వర్క్,దెందులూరు-పంగిడి గూడెం రోడ్‌కు ఎన్‌హెచ్ 5 నుండి రైల్వే గేట్ వరకు రోడ్ ప్యాచ్ వర్క్‌జంగిల్ క్లియరెన్స్ పనులు జరుగుతున్నాయన్నారు. మండలంలోని మలకచర్ల రోడ్ సూరప్పగూడుం- రామారావు గూడెం వరకు 6 కిమి నిర్మాణానికి రూ.కోటి 50 లక్షలకు ప్రతిపాదనలు పంపామని,ఎస్సీ ఎస్టీ ప్లాన్‌లో ఇప్పటికే 1500 మీటర్ల సిమ్మెంట్ రోడ్ నిర్మించడం జరిగిందన్నారు.మిగిలిన రహదారికి ప్చాచ్ వర్క్‌లు చేసి రోడ్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు రాగానే రహదారి నిర్మాణ పనులు చేపడతామన్నారు.

పెదపాడు మండలంలో :

పెదపాడు మండలంలో రోడ్ల నిర్వహణకు గానూ, రూ.7లక్షల మంజూరయ్యాయని,ఈ నిధులతో రోడ్లపై రోడ్లపై గుంతలు,పూడ్చి,ప్యాచ్ వర్క్‌లు,జంగిల్ క్లియరెన్స్ పనులకు రూ.7 లక్షలు నిధులు మంజూరయ్యాయని,పెదపాడు,ముప్పర్రు,రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు చేయడం జరిగిందన్నారు.వట్లూరు-కొప్పాక రోడ్‌లో కల్వర్ట్ పనులు పూర్తయ్యాయని ఏలూరు-పెరికీడు 18 కిలోమీటర్లలో 7కి.మి తారురోడు,3 కి.మి సిమ్మెంట్‌రోడ్ నిర్మాణం జరిగిందన్నారు.మిగిలిన 8 కి.మి రోడ్ నిర్మాణం జరుగుతుందన్నారు.కోత్తూరు400 మీటర్ల సిమ్మెంట్ రోడ్ నిర్మాణంచేయాల్సిఉందన్నారు.పెదపాడులో 120 మీటర్ల వసంత వాడలో 50 మీటర్లు,పెరికీడు వద్ద 150 మీటర్లు కల్వర్ట్‌ల వల్ల ఆగిన పూర్తిచేయాల్సి ఉందన్నారు.ఆగిన పనులను ఈ నెలాఖరు నాటికి సిమెంట్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## ఉన్నతి తో ఉపాధి అవకాశాలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 10 :** మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి అభివృద్ధి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం కామయ్యపాలెం గ్రామంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటుచేసిన ఎగ్ కోర్టు వ్యాపార సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తి కరణ ఉపాధి అవకాశాలు విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ పథకంతో వృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బండారు అనిల్, కూటమి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, గుడెల్లి లక్ష్మీనారాయణ, పానుగంటి శ్రీను, బండారి మధు, పేరం శ్రీను, పేరు బోయిన నాగరాజు, ఏపిఎం బళ్లారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయాలి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 10**:మండలంలోని ఆకులూరు గ్రామానికి పాఠశాల భవనం లేక సుమారు 40 మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే భవనం మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని ముక్కలి మహేష్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దులు వంతల మల్లేశ్వరరావు, వంతల హరి, కిలో రాజు, మఠం సిద్దేశ్, అలాగే తెదేపా నాయకులు కొర్ర బలరాం, కొర్ర భాస్కర్ హాజరయ్యారు.

## వందే మాతరానికి 150 సంవత్సరాలు- బూసుకొండలో ఎన్ ఎస్ ఎస్ ర్యాలీ

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 10**:బంకిచంద్ర చటర్జీ రాసిన వందే మాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో బూసుకొండ గ్రామంలో సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు కిషోర్, శ్రీనివాస్ నిర్వహించడం జరిగింది. వ్యక్తిగత సేవా శిబిరంలో భాగంగా జరిగిన ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ కార్యకర్తలు "భారత్ మాతాకీ జై" అనే నినాదాలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. శంకర్రావు కూడా ఈ ర్యాలీని సందర్శించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంకిచంద్ర చటర్జీ రచించిన గేయం స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వంపై విద్యార్థులు, వాలంటీర్లు పొందిన ప్రేరణను వివరించబడింది. వందే మాతరం గేయం గొప్పతనాన్ని, భారతీయ స్వతంత్ర ఉద్యమంలో దాని పాత్రను ప్రతి ఒక్కరికి తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 10:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఇటీవల మరణించిన రెండు కుటుంబాలను జగ్గంపేటనియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం పరామర్శించారు. రామచంద్రపురం గ్రామం జనసైనికుడు తుమ్మలపల్లి రమేష్ అనుచరుడు రేవూరి శ్రీను నాన్నమ్మ రేవూరి పెంటమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు.బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.అదే గ్రామానికి చెందిన రేవూరి సూరుడు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.. పరామర్శించిన వారిలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, సంబరి శివ సంబరి చక్రధర్,మాదారపు వీరబాబు, వైస్ ప్రెసిడెంట్ రేవూరి శ్రీను,మాజీ ఎంపీటీసీ పెంటపల్లి సత్యవతి, మాజీ ప్రెసిడెంట్ పొన్నగంటి అప్పయమ్మ, అదియ్య తదితరులు ఉన్నారు.



# 27 మందికి రూ.17.78 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** స్థానిక రావులమ్మనగర్ లోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నియోజవర్గంలోని 27 మందికి రూ.17.78లక్షలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందరరేగా నవీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే అనేక దఫాలుగా కోట్లాది రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. మరికొన్ని చెక్కులు మంజూరు అయినట్లు సీఎం కార్యాలయం నుంచి సందేశం వచ్చిందని త్వరలోనే వాటిని సైతం పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన అభిమానంతో పంపిన దరఖాస్తులన్నీ ఆమోదిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్ ఫండ్ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తోట గాంధీ, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పాఠంశెట్టి రవి, కుంచే తాతాజీ, జ్యోతుల రాంబాబు, ఎస్ బాబు, రాయి సాయి, నలమహారాజు, బు సాల విషు?, బాలనాగు, కురుకూరి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76 వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం..



**అడ్డతీగల,పెన్ పవర్, డిసెంబర్10:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, అడ్డతీగల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రంపచోడవరం ఇంచార్జ్ డాక్టర్ కోదండ వాసవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అడ్డతీగల మండల న్యాయ సేవాధికర కమిటీ కూడా పాల్గొని, న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. అడ్వకేట్ కె. ఎన్.వి రమణ మూర్తి మాట్లాడుతూ, చట్టం పట్ల విద్యార్థులు మంచి అవగాహన కలిగి ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టే వారిపై ఎలాంటి శిక్షలు ఉంటాయనేవి సవివరంగా వివరించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ.వి మోహన మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతటి చక్కటిదో వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించగలిగితే ఎటువంటి సమస్యను అయినా రాకుండా ఎదుర్కోవచ్చు అని, ప్రతి విద్యార్థి కూడా జ్ఞానమైన విద్యని అభ్యసిస్తే,ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని డాక్టర్ మోహన్ విద్యార్థులకు వివరించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థులకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ స్టేట్ ప్రెసిడెంట్లు జాలరి. వీరభద్రరావు, బాదా. మోహన్, తమదాల.క ృషా?రెడ్డి, డాక్టర్ అభినందన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా వారిని సంప్రదిస్తే వారికి న్యాయం చేసే దిశగా అండగా నిలబడతామని తెలిపారు . కళాశాల సిబ్బంది ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాస్, ఎకనామిక్స్ లెక్చరర్ నిస్సీ కుమార్, సివిక్స్ లెక్చరర్ పట్టాభి, బోటనీ లెక్చరర్ దుర్గా మహేశ్వరి, మ్యాథ్స్ లెక్చరర్ బాబూరావు తమ విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు. దీనిలో భాగంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు కళాశాల సిబ్బంది లో కొంతమందికి సత్కారాలు చేసి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల ప్రెసిడెంట్లు గిరిబాబు, ముసలయ్య, లింగారెడ్డి, స్వామిరెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-భారతీయ జనతా పార్టీ నాయకులు.



**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 10:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోనేడ ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు, అల్లు శివరామక ృష?, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు అన్నారు.బుధవారం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో కోరమండల్ కంపెనీ లిమిటెడ్, డివిజనల్ ఆగ్రోనోమిస్ట్,మోహన్ కుమార్, సీనియర్ ఆగ్రోనోమిస్ట్,బి ప ృధ్వి లాల్, మార్కెటింగ్ ఆఫీసర్,భాజీ, ఆగ్రోనోమిస్ట్ సచిన్ గోనేడ అభ్యుదయ కర్షక ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సహకారంతో,విజయవాడకు చెందిన సెంటర్ ఫర్ సైట్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

గోనేడ ఎంపిటిసి మెంబర్ బిజెపి సీనియర్ నాయకులు అల్లు శివరామక ృష? , కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు,కొండపల్లి వీర వెంకట సత్యనారాయణ, తామరడ ఎంపిటిసి మెంబర్ జనసేన నాయకులు గోకాడ దుర్గా నాగేంద్ర రాజా, సోమరాయణం పేట గ్రామ మాజీ సర్పంచి రాపేటి శ్రీనివాసరావు, ఆడారి శ్రీరామచంద్రమూర్తి, కంటా కాశీ విశ్వనాథం , కోనేటి శ్రీనివాసరావు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విజయవాడకు చెందిన సెంటర్ ఫర్ సైట్ కంటి ఆసుపత్రి వైద్యులు సుమారు 150 మంది పేదవారికి కంటి పరీక్షలు నిర్వహించి 2 లక్షల 60,000 వేల రూపాయలు విలువ చేసే కళ్ళజోళ్ళు బిజెపి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేసారు.

# బై ఫర్ కేషన్ పై గ్రామసభ



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 10 :** మండల బై ఫర్ కేషన్ పై బుధవారం బొడ్డ గండి పంచాయతీ డొంకరాయిలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

వై రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజిస్తూ గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే అన్నారు. గుర్తేడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి అన్నారు. బొడ్డగండి, కాని వాడ, ధారగడ్డ,గుర్తేడు, పాతకోట పంచాయతీలు గుర్తేడు మండలంలో ఉన్నాయన్నారు. పెరికివలస కేంద్రంగా 12 గ్రామాలతో ఒక పంచాయతీ ఏర్పడ నున్నదని తెలిపారు. అదేవిధంగా బొడ్డగండి పంచాయితీ డొంకరాయి గ్రామంలోబై పెర్ కేసన్ కోసం గ్రామసభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామ సభ లో మండల స్పెషల్ ఆఫీసర్ దేవానంద్, డిప్యూటీ ఎంపీడీవో ఆర్ఎస్ శ్రీనివాసరాజు, సర్పంచ్, ఎంపీటీసీ కరక వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు ప్రజలు గ్రామ సభకు హాజరైనగ్రామ సభకు హాజరైనారని తెలిపారు.

## ఏలూరు పార్లమెంట్ పరిధిలో మరో నాలుగు ఆర్వోబీలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు డిసెంబర్ 10 పెన్ పవర్ :** ఏలూరు పార్లమెంటు పరిధి లో ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. కైకలూరు మండలం అటపాక – వరాహపట్నం, వదర్లపాడు – వరాహపట్నం పల్లెవాడ– రామవరం, ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయన్నారు.కేంద్ర మంత్రి కొక్కెరపాడు రైస్ మిల్లు వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్దా ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



## ఈనెల 13న 4వ జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

మీడియా సమావేశం లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 13న 4వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తునట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత తెలిపారు. ఆమెతో పాటు, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి లు జిల్లా జడ్జ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడ్డదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ–లిటిగేషన్ కేసులు, తదితర కేసులు పరిష్కరించు కోవచ్చన్నారు.హై కోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలనా కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చునన్నారు. ఎక్సైజ్ కేసులలో డ్యూటి పేయిడ్, నాన్ డ్యూటి పేయిడ్ కేసుల ను రాజీ చేసుకోవచ్చున న్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు 18,035 కేసులను రాజీ చేయడానికి గుర్తించా మన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవా లన్నారు.జాతీయ న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించడం, ప్రజలకు తక్కువ ఖర్చుతో న్యాయం అందించడం, రాజీ ద్వారా చట్టపరమైన వివాదాలను ముగించేందుకు లోక్ అదాలత్ వేదికగా నిలుస్తోందన్నారు. రాజీపడ్డ కేసులకు కోర్టు ఫీజు రీఫండ్ లభించడం, తీర్పులు తుది తీర్పులుగా పరిగణించబడడం వల్ల ప్రజలు పెద్ద ఎత్తున ప్రయోజనం పొందుతున్నారు. ఈ సంవత్సరం లో జరిగిన గత 3 జాతీయ లోక్ అదాలత్ లో 756 సివిల్ కేసులు, 547 యాక్సిడెంట్ కేసులు, 15431 రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, 518 ప్రీ–లిటిగేషన్ కేసులు, మొత్తం 17073 కేసులు పరిష్కరించామన్నారు. పరిష్కరించిన మొత్తం సొమ్ము వంద కోట్ల తొంబై తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల నాలుగు రూపాయులు ఇప్పించినట్లు ఆమె తెలిపారు.

2024 లో జరిగిన 4 జాతీయ లోక్ అదాలత్ లలో 2131 సివిల్ కేసులు, 7796 రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, 696 ప్రీ –లిటిగేషన్ కేసులు, మొత్తం 10623 కేసులు పరిష్కరించి నట్లు తెలిపారు. ఈ కేసుల్లో మొత్తం సొమ్ము నూట అరవై రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల తొంబై రూపాయులన్నారు. డిసెంబర్ 13 వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ కు 46 బెంచులు ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. హై కోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలనా కేసులు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించు కోవచ్చునన్నారు. ఎక్సైజ్ కేసులలో డ్యూటి పేయిడ్, నాన్ డ్యూటి పేయిడ్ కేసుల ను రాజీ చేసుకోవచ్చున న్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు 18,035 కేసులను రాజీ చేయడానికి గుర్తించామన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జరుగుతోందన్నారు.

## వేంపాడులో పేకాట శిభిరంపైపోలీసుల దాడి

* 10మంది పేకాట రాయుళ్ల అరెస్ట్



**ఏలూరు డిసెంబర్ 10 పెన్‌పవర్ :** పెదపాడు మండలం వేంపాడు గ్రామంలో పేకాట శిభిరంపైదాడి చేసి పేకాడుతున్న 10మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు పెదపాడు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు. పేకాడుతున్నవారి నుండి రూ 17వేల 890,10 సెల్‌ఫోన్లు,8 మోటాకె వాహనాలు స్వాధీనం చేసుకుని వారిపై పెదపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్బంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపైచట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్న చరవాణి నెం.9440796637కు సమాచారాన్ని అందించిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపైకఠిన చర్యలు తీసుకుంటామని,సమాచారం అదించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు

# భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** వివిధ పాఠశాలల్లో భూసార పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపిక చేసిన స్కూల్స్, ఉన్నత పాఠశాలల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ),వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏలేశ్వరం గురుకుల పాఠశాల , లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ అధికారిణి పి. వి. కె. లక్ష్మి, సామర్లకోట ఎస్టిఎల్ లు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పంటలు దిగుబడులు బాగా రావాలంటే ఖచ్చితంగా భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషకాల ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆత్మ బి.టి.యం. నీలి బాబురావు సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్ యాప్ లో ఆన్లైన్ చేసే విధానమును విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, సైన్స్ టీచర్ , ఏ. ఈ. ఓ. సత్య , వి ఏ ఏ లు రాజ్ కుమార్ , దీప్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల క్షేత్రంలో వైభవమైన పూజలు - భక్తుల విరాళంతో నిత్య అన్నదానానికి బలం

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 10:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తిరుమల క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నలుమూలలనుంచి భక్తులు తరలి వస్తున్నారు. స్వామివారి తీర్థ దర్శనం కోసం ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. ప్రత్యేక పూజలు, అర్చనలు ఎంతో శ్రద్ధాభక్తులతో నిర్వహించడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.బుధవారం స్వామి సన్నిధిలో ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతుల్లో విశిష్ట పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు దైవానుగ్రహాన్ని పొందినట్లు తెలిపారు.ఇదే సందర్భంలో, ఆలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కోసం భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. హైదరాబాద్ బోరంపేటకు చెందిన కిలారు సోమశేఖర్, దివ్య తేజ వారి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో1,11,111/- విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. ఈ నిధులు అన్నదాన కార్యక్రమం మరింత విస్తరించడానికి వినియోగించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. విరాళం అందించిన కుటుంబాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి శతకం బహుకరించి ప్రత్యేక సత్కారం అందించారు. భక్తి పరమాత్మ సాధనలో దాతృత్వం గొప్పది అని అర్చకులు పేర్కొన్నారు.



# అమ్మకానికి ఆంధ్రప్రదేశ్ అన్న విధంగా ప్రస్తుత ప్రభుత్వం పాలన ఉంది. మాజీ మంత్రి కొట్టు

* కోటి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా కేంద్రాలకు తరలింపు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 10.**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వైఎస్సార్ సీపీ కార్యాలయం నుండి కోటి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా కేంద్రాలకు తరలింపు కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఉపముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన 30వేలు సంతకాల పత్రాలను జిల్లా కేంద్రానికి తరలించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ బయల్దేరి జిల్లా కేంద్రం భీమవరంకు పెద్దఎత్తున బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మకానికి ఆంధ్రప్రదేశ్ అన్న విధంగా ప్రస్తుత ప్రభుత్వం పాలన ఉంది. మొత్తం అంతా అమ్మేయడానికే చూస్తున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు మెడికల్ విద్య అందాలనే ఉద్దేశ్యంతో ఎంతో కష్టపడి 17కాలేజీలు సాంక్షన్ చేయించి 5 మెడికల్ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తుచేసారన్నారు. పేదలకు ఉచిత విద్యతో పాటు వైద్యం అందుబాటులోకి వస్తుందని,. ఇలాంటి అవకాశాన్ని పేదలకు దక్కకూడదని ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తుంది ఇంత ఎంత దుర్మార్గం అని ప్రశ్నించారు. ఈ పవన్ కళ్యాణ్ చంద్రబాబు ఏం చెప్తే అదే వేదం అని భావిస్తున్నారు తప్ప అన్యాయం జరుగుతుందన్న ఆలోచన లేదన్నారు.. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను 99పైసలకు కేటాయిస్తున్నారన్నారు. లులు మాల్ కోసం కొన్ని వందల కోట్ల ఆస్తిని కారు చౌకగా అప్పగిస్తున్నారని, వెనుక నుండి కోట్లు కాజేస్తున్నారని దుయ్యబట్టారు. మళ్ళీ మనం రాలేము అని ముందే తెలుసి దారుణంగా దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. విద్య వైద్యం పేదలకు ఉచితంగా అందించడం ప్రతీ ప్రభుత్వం యొక్క ముఖ్యమైన పని గుర్తుచేశారు.షిప్ యార్డు లను, నౌకాశ్రయాలను కూడా ప్రైవేటు చేయడానికే ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ ఏ శాఖలో ఉన్నాడో ఆయనకే తెలీదు. హెలికాప్టర్ లు ,విమానాలు వాడుకొంటూ తిరగడం తప్ప ఆయనకు ఇంకేం తెలీదన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని కోరారు..

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ముప్పిడి సంపత్, కుమార్ కొలుకులూరి ధర్మరాజు జడ్డు హరిబాబు, గుండుమోగుల సాంబయ్య,గారపాటి వీరకుమార్, ఎలిసెట్టి నరేంద్ర, చెన్న జనార్ధన్ సిరాపు శాంత కుమార్,బొద్దని శ్రీనివాస్, కర్రి వరహారాల రెడ్డి, సలుమూరి ప్రకాష్,పొట్ల ఏడుకొండలు,కర్నాటి కన్నయ్య, గోక వెంకటేశ్వరరావు, మిరియాల శేషు గుండుమోగుల మునీంద్ర, కట్ట రంగబాబు వట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా వసుధ బాధ్యతలు స్వీకరణ



**పెన్ పవర్ ఉంగుటూరు, నవంబర్ 10:**నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్త ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె. వసుధ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న ఆమె బదిలీపై నారాయణపురం కళాశాలకు జాయిన్ అయ్యారు.

ఆమె గతంలో రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్, మొవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోటెక్నాలజీ లెక్చరర్‌గా విధులు నిర్వర్తించి విశేష సేవలు అందించారు. నారాయణపురం కాలేజ్‌కు చేరుకున్న వసుధకు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘన స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ వసుధ మాట్లాడుతూ "కళాశాల అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం. అందరి సమైక్యంతో ఈ విద్యాసంస్థను ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.

## ర్యాలి గ్రామంలో జగన్మోహిని కేశవ స్వామి వారి పవిత్రోత్సవాలు వైభవంగా



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 10:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం పవిత్రోత్సవముల రెండవ రోజు కార్యక్రమాలు ఉదయం నుంచి ప్రత్యేక వైభవం సంతరించుకున్నాయి.

ఉదయం ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాఃవచనం, పవిత్రములకు పర్యగ్నికరణం, ఉత్సవమూర్తులకు స్నపనీతిరుమంజనం, శాంతి హెూమములు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల నడుమ జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని దైవానుభూతిని పొందారు.ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరావు దంపతులు, ఆలయ ఈవో బి. వెంకటరమణమూర్తి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.సాయంత్రం పవిత్రముల ఊరేగింపుతో గ్రామంలోని వీధులు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. పంచశయ్యాధివాసం, పౌత్రము, సర్వదేవతా ఆహ్వానం, మహా శాంతి హెూమాలు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి నీరాజన, మంత్రపుష్పములు సమర్పించగా, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## రేపు జగ్గంపేట గురుకుల పాఠశాలలో విద్యావికాస కార్యక్రమం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 10**: జగ్గంపేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 12వ తేదీ శుక్రవారం విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి విద్యా వికాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ జివి లలిత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ డబ్ల్యుఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, డీఎంహెచ్ ఓ, కాకినాడ జీజీహెచ్ మానసిక వైద్యులు డాక్టర్ కృష్ణవాసన్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ జి.సాయిరాం హాజరవుతారన్నారు.

## సంక్షేమ బోర్డు పథకాల అమలుకై 12న జరిగే సదస్సును జయప్రదం చేయండి



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాల అమలు కొనసాగాలని, ఈ దిశగా ఈ నెల 12న కాకినాడలో జరుగనున్న సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఏపీ బిల్డింగ్ %డ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ సంఘం నేతలు.సాంబమూర్తి నగర్ రెవెన్యూ కాలనీ రోడ్‌లోని పి.ఆర్. భవనంలో శుక్రవారం ఉదయం జరిగే ఈ సదస్సుకు తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రిషన్లు, పెయింటర్లు, ప్లంబర్లు, వడ్రంగులు, తదితర విభాగాల కార్మికులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ కోరారు. బుధవారం ఉదయం నగరంలోని వీర్ కమల్ సెంటర్, కరణం గారి సెంటర్, కొండయ్యపాలెం, దుర్గా నగర్, గుడారిగుంట,అయోధ్య నగర్, దుమ్ములపేట,గ్లాస్ హౌస్ సెంటర్, జై రామారావుపేట తదితర ప్రాంతాల్లో కార్మికుల అడ్డాల వద్ద సదస్సు కరపత్రాలు పంపిణీ చేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోకల ప్రసాద్ హాజరయ్యారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ మొత్తం 110 కోట్లు కాగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఐదు కోట్లు పైగా పెండింగ్‌గా ఉన్నాయని తెలిపారు.స్థానిక కార్మికులకు పనులు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారిని నియమించడం ద్వారా ప్రభుత్వం నిధులను కేటాయించినా ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు ప్రభుత్వానికి మరిచిపోయి నట్టుగా ఉందని, కార్మిక శాఖ మంత్రికి ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పండగలోపు భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలుపై ప్రభుత్వం తీపికబురు చెప్పాలని, లేకపోతే పండగ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సంఘాలు ఐక్యంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ, సత్యనారాయణ,వినోద్ కుమార్, త్రినాధ్, సూరిబాబు, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో మెరిసిన ఆదిత్య విద్యార్థులు

జెంటిల్ బయోసైన్స్‌లో ఉద్యోగాలు




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 10:**ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగానికి చెందిన విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ సంస్థ జెంటిల్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో విజయవంతంగా ఎంపికై ఆఫర్ లెటర్లు అందుకున్నారు.ఈ విషయాన్ని ఆదిత్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు వెల్లడించారు.ఎంపికైన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ నాయుడు,విభాగాధిపతి డాక్టర్ కే.ఎన్.మూర్తి అభినందిం చారు.ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ,పరిశ్రమ – అకడమిక్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆదిత్య ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ విభాగం జెంటిల్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో ఒక ముఖ్యమైన ఎం.ఓ.యు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణలు, పరిశోధనా అవకాశాలు విస్తృతంగా లభించనున్నాయని చెప్పారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పించినందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీ.ఎన్.వి.ఎస్.ఎస్. రాంబాబు, టెక్నికల్ మేనేజర్ డా. చందు, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శ్రీనివాస్ తదితర జెంటిల్ బయోసైన్స్ ప్యానల్ సభ్యులకు ఆదిత్య యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం.

ప్రపంచంలో జరిగే ప్రతి పోరాటం హక్కుల సాధన కోసమే: నూతలపాటి.




**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అధ్యక్షతన జరిగిన సమావేశానికి మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ , హిస్టరి, ఎకనమిక్స్ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహింపబడిన మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ కారణాలతో వివక్ష లేని జీవనం గడపడం , చిత్రహింసలు, క్రూరత్వం నుంచి బయటపడటం, వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ, నిష్పాక్షిక, బహిరంగ విచారణ పొందే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయని అన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన నూతలపాటి అప్పలకొండ మాట్లాడుతూ ప్రపంచంలో జరిగిన ప్రతీ పోరాటమూ హక్కుల కోసమని, రాజరికాల దగ్గరనుండి ప్రజాస్వామ్యం, హాజరుక వ్యవస్థలో రాజ్యాల వరకూ ప్రజలు తమ హక్కుల కోసం వాటి రక్షణ కోసం పోరాడారని అన్నారు.20 వ శతాబ్ధం లో మానవహక్కులపై ప్రభుత్వాలు రక్షణాలు కల్పించాయని, యునైటెడ్ నేషన్స్ సభ్య రాజ్యాలు 1948 డిసెంబరు 10వ తేదీన మానవ హక్కులపై ఒక తీర్మానాన్ని విడుదల చేశారని, మానవ హక్కులకు భంగం కలిగితే సంబందిత శాఖకు ఫిర్యాదు చేయాలని తెలియాలి అన్నారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ ఆర్ఆర్సి కొ–ఆర్డినేటర్ డా. ఎస్కే మదీనా, అద్యపకులు వి రామ రావు , కె. సురేష్. డా. శివప్రసాద్. వీరభద్ర రావు, శ్రీ లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన , పుష్పా , సతీష్ అధ్యాపకేత సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల కు ఐరన్ బీరువా అందించిన పేరిచర్ల...

* తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ సేవలు స్ఫూర్తి దాయకం.లయన్ ఎన్ వి వి యస్ పాపా రావు నాయుడు.
* 316 జి జిల్లా గవర్నర్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 10.**ప్రపంచ వ్యాప్తగా 210 దేశాలు లో లయన్స్ క్లబ్ సేవలు అందుతున్నాయని పేదల ఆకలి తీర్చడం..ప్రకృతి పరిరక్షణ.విద్యకు ప్రోత్సాహం కేన్సర్ డయాబైటిస్ అవగాహన మెడికల్ క్యాంపు లు తో ప్రతి నిమిషం సేవా కార్యక్రమం జరుగుతుంది అని జిల్లా లో సామర్ధమంత మైన క్లబ్ గా డైమండ్స్ లయన్స్ క్లబ్ విస్తృత సేవలు అందిస్తుందని జిల్లా లయన్స్ గవర్నర్ ఎన్ వి వి యస్ పాపారావు నాయుడు అన్నారు.

పేరిచర్ల ఫౌండేషన్ లయన్ పేరిచర్ల వీరభద్రరాజు తరుపున కడియద్ద హైస్కులు కు పాఠశాల కు ఐరాన్ బీరువా. స్టేషనరి పరిక్ష అట్టలు, లైబ్రరీ పుస్తకాలు అందించారు. పర్యావరణ పరిరక్షణ కై మొక్కలు నాటారు దాతలు పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యకు విద్యార్థుల కు మనం అందించే సాయం దేశాభివృద్ధికి సహకారం అని విద్యాతోవ్యక్తి అభివృద్ధి చెందడమే కాక సమాజానికి ఉపయోగం అని లయన్ పేరిచర్ల వీరభద్ర రాజు సహకారం తో బీరువా అందిచాం అన్నారు జోన్ చైర్ పర్సన్ షేక్ బాజీ మాట్లాడుతూ డైమండ్స్ సేవలు స్ఫూర్తి దాయకం అని డైమండ్ వీరభద్ర రాజు పేరిచర్ల సేవలు విద్యకు విద్యార్థుల అభ్యున్నతకి ఉపయోగం అన్నారు ఆర్గనైజర్ లయన్ కొత్త సుభద్ర మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధి కి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు అతిధులు ను శాలువా లతో సత్కరించి పూల మొక్కలు బహుమతి గా అందించారు

ఈకార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి క్లబ్ డైరెక్టర్ ఇంద్ర వాణి పిల్లలు తో జాతీయ గీతం ప్రతిజ్ఞ చేయించారు ఈకార్యక్రమ లో లయన్ ఆకుల సతీష్ లయన్ యస్ వి సి సత్తిబాబు లయన్ తమ్మా బత్తుల సత్యనారాయణ మానేపల్లి కిరణ్. గాజులు మురళీ కృష్ణ దాసరి వెంకటేశ్వర రావు బాబు రావు నడింపల్లి కృష్ణంరాజు భయ్యా నరసింహ మూర్తి కొత్త ఉమా మహేశ్వరీ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థికి 12,000 ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 10.**జనసేన పార్టీ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసు జనవాణి కార్యక్రమంలో బుధవారం ప్రభుత్వవిప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు జనవాణి కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేట నందు అన్నమాచార్య యూనివర్సిటీ నందు సెకండ్ ఇయర్ చదువుకుంటున్న ఓ నిరుపేద కుటుంబం వారి, ఆర్థిక ఇబ్బందులు చేత కుమారుడి చదువు నిమిత్తం కాలేజీ ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నామని బొలిశెట్టికి తెలియజేయగా వెంటనే స్పందించిన బొలిశెట్టి శ్రీనివాస్ తక్షణం కాలేజీ ఫీజు నిమిత్తం అక్షరాల 12 వేల రూపాయలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వాదాల కుంటలో భారీ అన్నసమారాధన



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 10.**మండలంలోని వాదాలకుంట గ్రామ శివారులో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద బుధవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వార్షిక మహెూత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగిన పచ్చ వాల్లో భాగంగా స్వామివారికి ఉదయం సాయంత్రం వేళలో గంధ సింధూరం, తమలపాకు వంటి వాటితో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఇదిలా ఉంటే ఈ ఆలయాన్ని గత 40 ఏళ్ల కిందట గ్రామానికి చెందిన దళిత భక్తులు పాముల ముత్తమ్మ అభిమన్యుడు దంపతులు నిర్మించారు. అప్పటినుండి ప్రతి ఏటా స్వామి వారికి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పాముల వెంకటేశు, అర్జునరావు తెలిపారు. గ్రామస్తులు, భక్తులు సహాయ సహకారాలతో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంజనేయ స్వామి వారికి ఇష్టమైన మంగళవారం రోజు వేదమంత్రాలతో స్వామివారికి పూజాది కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాలుపంచుకున్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి: జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ, ఇప్పటివరకు రైతుల నుంచి 1.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే పంటను అమ్ముకునేలా అధికారులు పర్యవేక్షణను పెంచాలని సూచించారు. రైతులకు వారి ధాన్యం విలువ నిర్ణీతకాలంలో చేరేలా ఎఫ్టీవోలను త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు.రైస్‌మిల్లుల వద్ద ట్రక్కులు నిల్వ ఉండకుండా వెంటనే ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలని జేసీ పేర్కొన్నారు. రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేస్తే ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం సజావుగా ముందుకు సాగుతుందని చెప్పారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు, వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, డీఎస్వో సత్యనారాయణ రాజు, ఎడీఏలు, ఏవోలు, సీఎస్డీటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎద విధానంలో దాళ్వా సాగు: ఖర్చు తగ్గింపు, కూలీల కొరత అధిగమించే మార్గం



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 10**: కరప మండలం జెడ్.భావారం సొసైటీ ఆవరణలో బుధవారం మండల వ్యవసాయ అధికారిణి (ఏవో) ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం రైతుల దృష్టిని దాళ్వా సాగులో అనుసరించాల్సిన ఆధునిక, ఖర్చు తగ్గించే పద్ధతుల వైపు మళ్లించింది. ?ఈ సందర్భంగా ఏవో ఇమ్మిడిశెట్టి సత్య మాట్లాడుతూ, రైతులు దాళ్వా పంటకు సంబంధించిన పనులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. ముఖ్యంగా, ఎద విధానంలో సాగు చేపట్టడం ద్వారా పెట్టుబడి ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చని, నేడు ప్రధాన సమస్యగా ఉన్న కూలీల కొరతను కూడా సమర్థవంతంగా అధిగమించవచ్చని ఆమె వివరించారు. భూమి ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, రైతులు వ్యవసాయ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తగలబెట్టవద్దని, వాటిని పొలాల్లోనే కుళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరారు. వ్యర్థాలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యంతో పాటు నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆమె స్పష్టం చేశారు. దాళ్వా సాగుకు అవసరమైన ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, తొలకరి పంట నమోదు ఆధారంగా రైతులకు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఎరువుల వినియోగంలో కీలక సూచనలిస్తూ, భాస్వరం (ఫాస్ఫరస్) ఎరువు మొత్తాన్ని దమ్ములో వేసి, మిగిలిన నత్రజని, పొటాష్ ఎరువులను కేవలం రెండు మోతాదులలో అందిస్తే సరిపోతుందని ఏవో తెలిపారు. దాళ్వా సాగులో పాటించాల్సిన మెరుగైన పద్ధతులపై ఆమె రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బండారు శ్రీరాములు, గ్రామ వ్యవసాయ సహాయకులు యం.అంబేద్కర్, ఏ.సురేష్, జడ్.భావారం సొసైటీ చైర్ పర్సన్ గంటా వీరన్న చౌదరి, కూటమి నాయకులు బత్తుల సతీష్, బోనాసు పుల్లయ్య ప్రసాద్, వీరంరెడ్డి ముత్యాలరావు, గోన ఆంజనేయులు, సొసైటీ సీఈవో రాయుడు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం

కోటి సంతకాల సేకరణ లో సిటీ నుంచి 50 వేలకు చేరిక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా బుధవారం కోటి సంతకాల సేకరణ ముగింపు దశ కు చేరుకున్న క్రమంలో సిటీ నియోజకవర్గం నుండి సుమారు 50 వేల సంతకాలకు చేరుకున్నాయని, ప్రస్తుతం 40 వేల పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయం నకు జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ పంపించారు. పార్టీ కార్యాలయం వద్ద ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం ఇప్పటికే 5 కాలేజీలు రెండవ సంవత్సరం నడుస్తున్నా యన్నారు.ప్రజా సంక్షేమ వ్యతిరేకి నారా చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విమర్శించారు.

ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ పార్టీ గత కొన్ని రోజులుగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రమంతటా చేస్తున్నామన్నారు. ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తూ వారే స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారన్నారు.ఈ నెల 16 వ తారీఖున రాష్ట్ర గవర్నర్ ని కలసి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలని పార్టీ నేతలు, విద్యార్థులు ప్రజలు కోరతమన్నారు. ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ శ్రేణులు రాష్ట్రమంతటా పూర్తిచేసి అవసరమైతే హై కోర్టు లేదా సుప్రీమ్ కోర్టు కు వెళ్లి విద్యార్థుల ఆశలను ప్రజల శ్రేయస్సు కోసం పోరాడతామని భరత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు, , పాల్గొన్నారు.

## ఉద్యోగోన్నతి పొందిన పంచాయతీ కార్యదర్శులకు కరపలో ఘన సన్మానం, వీడ్కోలు



**కరప, పెన్ పవర్, డిసెంబర్ 10:** మండల పరిధిలోని పంచాయతీలకు తమ విశిష్ట సేవలను అందించిన కార్యదర్శులకు ఉద్యోగోన్నతి లభించిన సందర్భంగా, బుధవారం కరప మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ చంద్రన్న సమావేశ మందిరంలో వారికి ఘనంగా సన్మానం చేసి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, పెంకే సత్తిబాబు, ఎంపీడీఓ జటావల్లభుల శ్రీనివాస్ లతో పాటు మండల పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. సుదీర్ఘకాలంగా మండలంలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు ఉన్నత పదోన్నతులు, బదిలీలు పొందారు. వీరిలో యండమూరులో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పీఎస్ఆర్ బ్రహ్మానందం మరియు వేళంగిలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పినిశెట్టి వీరభద్రరావులు డిప్యూటీ ఎంపీడీఓలుగా పదోన్నతి పొందారు. పీఎస్ఆర్ బ్రహ్మానందం ముమ్మిడివరం మండలానికి, పినిశెట్టి వీరభద్రరావు రామచంద్రపురం మండలాలకు బదిలీ అయ్యారు. అదే విధంగా, మండలంలోని ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు ఉన్నత పదోన్నతులు, బదిలీలు పొందారు. కరపలో గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన యు.నిర్మలాదేవి గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతి పొంది, సామర్లకోట మండలం వెంకటకృష్ణరాయపురంకు బదిలీ అయ్యారు. గురజనాపల్లిలో పనిచేసిన ఎం.సురేష్ కూడా గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగోన్నతి పొంది, తాళ్లరేవు మండలం కోరంగి పంచాయతీకి వెళ్లారు. వేములవాడలో విధులు నిర్వహించిన పి.ఉమామహేశ్వరి గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతి పొంది, ఇదే మండలంలోని వేళంగి గ్రామపంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, ఎంపీడీఓ జటావల్లభుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన కార్యదర్శులు మండల అభివృద్ధికి చేసిన కృషిని, వారు అందించిన నిస్వార్థ సేవలను కొనియాడారు. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరడంలో వారి పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఉద్యోగోన్నతి పొందిన అధికారులందరూ కొత్త ప్రాంతాల్లోనూ తమ పనితీరును కొనసాగించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ?మండల గ్రామ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మండలస్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, వీడ్కోలు పలుకుతూ తమ అనుబంధాన్ని చాటుకున్నారు. మండల జీఎస్ డబ్ల్యూఎస్ అధికారి కర్రి శ్రీనివాసరావు, కార్యాలయం ఏఓ బీఎల్ నరసింహం, ఏపీఓ జె. ప్రభాకరరావు తదితరులు ఈ ఆత్మీయ వేడుకలో పాల్గొన్నారు. ఈ వీడ్కోలు సమావేశం, పదోన్నతి పొందిన కార్యదర్శులకు కరప మండలంతో ఉన్న అనుబంధాన్ని, ఇక్కడ అందించిన సేవలను గుర్తు చేస్తూ ఆనందకరమైన వాతావరణంలో ముగిసింది.

## బాల్య వివాహ ముక్త్ భారత్ లక్ష్యంతో అవగాహన

ఐడియల్ డిగ్రీ కాలేజీలో కార్యక్రమం




**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా కాకినాడ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడియల్ డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ%-%విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శకంగా మాట్లాడారు.బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారం, చట్టపరంగా శిక్షార్హ నేరమని లక్ష్మి తెలిపారు. నవంబర్ 27, 2025 నుండి మార్చి 16, 2026 వరకు దేశవ్యాప్తంగా బాల్య వివాహ నిర్మూలన కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం,రక్షణకు తీవ్ర ఆటంకాలని,ప్రతి పౌరుడూ బాలలను రక్షించే బాధ్యత వహించాలని సూచించారు.ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. వెంకట్రావు మాట్లాడుతూ,18 సంవత్సరాలు పూర్తికాకుండా అమ్మాయికి,21 సంవత్సరాలు పూర్తికాకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టవిరుద్ధమని,బాల్య వివాహ నిషేధ చట్టం 2006 మరియు పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరువాత విద్యార్థులతో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించి, నినాదా లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ కామరాజు, జిల్లా బాలల పరిరక్షణ సంరక్షణ అధికారులు కె.శ్రీనివాసరావు, జె.విజయ, క్రాఫ్ కోఆర్డినేటర్ బి.కుమారి,బి.దుర్గా రాణి,ఎస్.చిన్నిబాబు,ఎం.సుధాకర్, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన, ఆదివాసీల 554 గ్రామాలను 5వ షెడ్యూల్డు లో చేర్చాలి



- ఆదివాసీల హక్కులను మానవ హక్కులుగా గుర్తించాలి
- ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు
- అయినాపురపు డిమాండ్

**రాజమహేంద్రవరం పెన్ పవర్, డిసెంబర్ 10:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 554 గిరిజన, ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చి వారికి హక్కులను కల్పించే వరకు ఆదివాసీ మహాసభ న్యాయ పోరాటం చేస్తుందని న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ స్పష్టం చేసారు. ఈ అంశం పై హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తోందని మండిపడ్డారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీల హక్కులను మానవ హక్కులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లడుతూ గిరిజనులు అధికంగా నివశించే గ్రామాలను 5వ షెడ్యూల్డు లో కలపాలనే సమస్యను పరిష్కరించాలని 2019లో అప్పటి గిరిజన సంక్షేమశాఖా మంత్రి పుష్ప శ్రీవాణి అధ్యక్షతన జరిగిన గిరిజన సలహా మండలి 2019లో తీర్మానించిందని గుర్తు చేసారు. అదే మంత్రి ఉన్నత అధికారులతో 5వ షెడ్యూల్లో కలపవలసిన 554 గ్రామాల జాబితా పై చర్చించారన్నారు. కాకినాడ జిల్లాలోని శంఖవరం మండలంలోని 15 , ప్రత్తిపాడు మండలంలోని 14 , రౌతుల పూడి మండలంలో 11 గ్రామాలు మొత్తం 40 గ్రామాలున్నాయన్నారు. 2019లో రంపచోడవరం ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కి లేఖ వ్రాసారు. అనంతరం 3 గిరిజన సంఘాలు హైకోర్టులో రిట్ పిటీషన్ (4957/2021 )దాఖలు చేయగా , 2022 ఏప్రిల్లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా 40 గ్రామాలకు 5వ షెడ్యూలు లో చేర్చే చర్యలు తీసుకోలేదన్నారు. ఈ ఆదేశాలు అమలుకాకపోవడంతో ఇటీవల ఆదివాసి మహాసభ హైకోర్టులో రిట్ పిటిషన్ (.33189/2025) దాఖలు చేసిందన్నారు. దాంతో కాకినాడ జిల్లా కలెక్టరు షాన్మోహన్ ఈ అంశంపై నివేదికలు ఇవ్వాలని పెద్దాపురం ఆర్ డి ఓ, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల తహశిల్దార్లును, ఎం డి ఓ లను ఈ నెల 2వ తేదీన ఆదేశించారన్నారు.1980 నుండి ఈ సమస్య పెండింగ్లో ఉందని, కాకినాడ జిల్లాలోని ఈ 40 గ్రామాలను 5వ షెడ్యూల్డు లో కలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపినా ఇప్పటికీ చేర్చలేదన్నారు. ఇదిలా ఉండగా, కాకినాడ జిల్లాలో 50 శాతం మించి ఉన్న గిరిజన జనాభా గ్రామాలు మరో 19 ఉన్నాయని వాటిని కూడా 5వ షెడ్యూలులో చేర్చాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. 5వ షెడ్యూల్లో కలపకపోవడం వలన ఆదివాసీలు భూమి పైన, వనరులు పైన హక్కులు పొందలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ మెంబర్ జర్తా సరస్వతి, జీడెం నాగేశ్వరరావు, కాకర దేవీ వరప్రసాద్, జర్తా బాలరాజు, లోతా వెంకట రమణ, ఆవూరి అప్పారావు, రొబ్బాల శ్రీను, సిహెచ్ వెంకటరత్నం, జక్కల పాండవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలి

స్థానిక 12వ వార్డులో కమిషనర్ రాహుల్ మీనా విస్తృత పర్యటన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:**నగరంలోని 12 వ వార్డులో కమిషనర్ రాహుల్ మీనా బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఖాళీ స్థలాలలో చుట్టుప్రక్కల ప్రజలు చెత్త వేయకుండా యజమానులు గ్రీన్ మ్యాట్ లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు నూతన భవన నిర్మాణాలను పరిశీలించారు. నిర్దేశిత ప్లాన్ ప్రకారం నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయాలని, ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్లపైకి వచ్చిన భవనాల ర్యాంపులను తక్షణమే తొలగించాలన్నారు. సెల్లార్ ప్రదేశాలను కేవలం వాహనాల పార్కింగ్ కే మాత్రమే వినియోగించాలని, ఇతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గౌతమి స్కూల్ వద్ద రహదారి అధ్వానంగా ఉండటంతో నూతన రహదారిని మంజూరు చేశారు. గాంధీనగర్-3 పార్కును సందర్శించి జిమ్ పరికరాలు, ఆట పరికరాలు మరమ్మతు చేయించాలని ఏఈకి సూచించారు. వార్డులో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రజలు బాధ్యతతో పనిచేసి నగరానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, అధికారులు ఉన్నారు.



## కడియం ప్రభుత్వ హాస్పటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,డిసెంబర్ 10**

రోగులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన సేవలు అందించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం కడియం ప్రభుత్వ హాస్పటల్ సి హెచ్ సి సెంటర్ ను ఎమ్మెల్యే గోరంట్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్లమాట్లాడుతూ, రోగులకు సత్వరమే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. హాస్పటల్లో సిబ్బంది కొరత ఉందని పై నివేదిక అందించాలని సూచించారు. రోగులతో మాట్లాడి హాస్పటల్ నందు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం హాస్పిటల్ సూపర్డెంట్ జి.రత్నమాధురితో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. స్క్రబ్ టైఫాస్ వంటి వ్యాధులకు పరీక్షలు చేసేందుకు సౌకర్యాల పై ఆరా తీశారు. వారితోపాటు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం తదితరులు ఉన్నారు.

## ఈనెల 12న టిడిపి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 10**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్ లో ఉన్న ఎంఎస్ఆర్ గ్రౌండ్స్ లో భారీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ వెల్లడించారు. ప్రతీ ఏటా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదిరెడ్డి కుటుంబం సహకారంతో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి జరిగే వేడుకలకు సిటీలోని 42 డివిజన్ కమిటీలు, సభ్యులు, క్రైస్తవులు తరలి రావాలని విజ్ఞప్తి చేసారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితర టీడీపీ ముఖ్య నాయకులతో పాటు దైవజనులు కూడా పాల్గొటారని వివరించారు. ఆదిరెడ్డి కుటుంబం క్రైస్తవులకు అండగా చర్చిల నిర్మాణం, పాస్టర్లకు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు మాట్లాడుతూ టీడీపీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను ఈ ఏడాది ముందుగానే నిర్వహించడానికి నిర్ణయించారన్నారు. క్రైస్తవుల ప్రతినిధి చిర్రా ప్రకాశం మాట్లాడుతూ, ఆదిరెడ్డి కుటుంబం క్రైస్తవులకు అండగా నిలబడుతోందన్నారు. క్రిస్మస్ వేడుకలతో ఆత్మీయ విందు ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మరుకుర్తి రవియాదవ్, చాపల చిన్నరాజు, సాల్మన్ రాజు, సుధాకర్, విల్సన్, సుందర్రావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 17 మంది అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో 17 మందిని అరెస్టు చేసినట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. గండేపల్లిలో 13 మందిని ఎస్ఐ శివ నాగబాబు, జగ్గంపేటలో నలుగురిని ఎస్సై రఘునాధరావు అరెస్టు చేశారు. వీరిని బుధవారం కోర్టులో హాజరుపరచగా 11 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా, ఆరుగురికి మూడు రోజులు పాటు జైలు శిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# జిల్లాలో వైద్య శాఖపై కలెక్టర్ సమీక్ష

**అప్రమత్తత, బాధ్యతాయుత సేవలపై దృష్టి**



**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**వైద్యాధికారులు బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు.బుధ వారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.జిల్లా లోని అన్ని పిహెచ్‌సీలు, యుపిహెచ్‌సీ లలో 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించాలన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రత్యేక అప్రమత్తత పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి పూర్తి స్థాయి సన్నద్ధత కల్పించాలన్నారు.పీఎంజేఏవై సర్వే 100 శాతం పూర్తి కావడంపై దృష్టి పెట్టాలని, పీఎంవీవీవై, ఎన్‌సిడీ 4.0 సర్వే, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, ఆర్‌సిహెచ్, హెచ్‌ఎంఐఎస్, యూ–విన్ పోర్టల్, ఎం.ఆర్. కాంపెయిన్, నేషనల్ డీ–వార్మింగ్ డే, టిబి, లెప్రసీ కేసులు, సీజనల్ వ్యాధులు తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు గురించి విపులంగా సమీక్షించారు.అన్ని అప్లికేషన్లలో వివరాలు సమయానికి అప్‌డేట్ చేయాలని, అమలు నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆశ కార్యకర్తల ఫీల్డ్ స్థాయి బాధ్యతలు,ఆశా యాప్‌లో అప్లోడ్ చేయాల్సిన ఈసీ విజిట్లు, హెచ్‌బీఎన్సీ విజిట్లు, ఐఎఫ్ఏ–విటమిన్ పంపిణీ, వీహెచ్‌ఎస్‌ఎన్‌డీ, వీహెచ్‌ఎస్‌ఎన్‌సీ కార్యకలాపాలపై వివరంగా సమీక్ష జరిగింది. మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించేందుకు ఫెసిలిటీ లెవెల్ మరియు కమ్యూనిటీ లెవెల్‌లో తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్ తెలియజేశారు.ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీలను త్వరగా గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించా లన్నారు.యూపిహెచ్‌సీ రామారావుపేట, ప్రతాప్‌నగర్, హెల్త్ వెల్ సెంటర్ పెదబ్రహ్మదేవం–1, 2, నేమం, తుని ఏరియా హాస్పిటల్ చిన్నపిల్లల విభాగాలకు జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రశంస పత్రాలు ప్రదానం చేశారు.సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్, డీసిహెచ్‌ఎస్ డా.మహేశ్వరరావు, డిఎల్టిఒ డా.చలమయ్య, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా. సుబ్బరాజు, ఎన్‌సిడీ %ఒ% ఆర్‌బిఎస్‌కే డా. అరుణ, డిపిఎంఒ డా. లక్ష్మి, పెద్దాపురం డివిజన్ సూపర్వైజింగ్ ఆఫీసర్ డా. ప్రశాంతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దేవకుమారి, డిప్యూటీ డెమో సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం

**మాజీ మంత్రి తోట నరసింహం**



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** వైద్యం చదవాలనుకునే పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం లో సేకరించిన సంతకాల ప్రజవైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను బుధవారం కాకినాడ వైసీపీ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా తోట నరసింహం బ్యాంకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందన్నారు. ఈ విధానం సరికాదని నరసింహం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కొప్పన శివనాథ్, గండేపల్లి ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, జగ్గంపేట మండల వైసిపి అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుం

## జిల్లాలో రేషన్ డిపోల, అంగన్వాడీల, మిడ్ డే మీల్స్‌పై ఆహార కమిషన్ సభ్యుల అకస్మాత్ తనిఖీలు

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 10:**జాతీయ ఆహార భద్రత చట్టం – 2013 అమలులో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి. కాంతారావు మంగళవారం కాకినాడ జిల్లాలో పలు రేషన్ డిపోలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు పాఠశాల మిడ్ డే మీల్స్‌ను ఆకస్మికంగా పరిశీలించారు.తనిఖీలలో భాగంగా రామారావుపేటలోని రేషన్ డిపో (0483074)ను సందర్శించిన ఆయన, లబ్ధిదారులకు రేషన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి రేషన్ డిపో (0483002)ను పరిశీలించి వెయిట్ మిషన్లు ఎప్పటికప్పుడు సరిగ్గా పనిచేయే విధంగా నిర్వహించాలని సూచించారు. రేషన్ డిపో (0423003)లో స్టాక్ బోర్డులు సక్రమంగా ప్రదర్శించాలన్నారు. ఇంద్రపాలెం రేషన్ డిపో (0423002)లో ఆహారధాన్యాల నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేకంగా సూచనలు జారీ చేశారు.

తరువాత ఇంద్రపాలెం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కమిషన్ సభ్యుడు, పిల్లలకు అవసరమైన పోషకాహారం సమయానికి అందడం, వారి మానసిక వికాసానికి అనుకూల వాతావరణం కల్పించాలన్న విషయాలను స్పష్టం చేశారు. మిడ్ డే మీల్స్‌లో ఎటువంటి ఆలస్యం జరగకూడదని హెచ్చరించారు.స్టాక్ రికార్డులో గమనించిన తప్పులను సరిచేయాలని సిడిపిఓకు ఆదేశించారు. ఇంద్రపాలెం జెడ్పీ పి హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం అమలును కూడా పరిశీలించిన బి.కాంతారావు, విద్యార్థులకు భోజనం సమయానికి అందించడంలో ఆలస్యం జరగకూడదని, స్టాక్ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంఈఓలకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఏఎస్ఓ ప్రసన్న, డిప్యూటీ తాసిల్దార్, ఎంఈఓ%––%1 మరియు 2, కాకినాడ అర్బన్ లీగల్ మెట్రాలజీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారి, మిడ్ డే మీల్స్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్,10:**షిర్డీ సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సాయిబాబాను దర్శగించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆ షిర్డీ సాయిబాబా వారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షులు చదలవాడ బాబీ,జనసేన నాయకులు ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, దాడి చినబుజ్జి, చిక్కాల భగవాన్, నాగబోయిన శివ, వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు వైయస్సార్ సిపి కార్యక్రమంలో మాయం అవుతున్న మెటల్



**వై రామవరం,పెన్ పవర్, డిసెంబర్ 10:** గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభించిన గడపగడపకు వైఎస్ఆర్సిపి పంచాయతీ డ్రైన్ల కోసం ఏర్పాటు చేసిన 20 ఎంఎం మెటల్ కొందరు అక్రమంగా తరరలించుకొని పోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే మండలంలోని చవిటి దిబ్బలు పంచాయతీలో చవిటి దిబ్బల గ్రామంలో రామాలయం దగ్గర నుండి ఆర్ అండ్ బి రహదారి వరకు డ్రైనేజ్ , కల్వర్టు నిర్మాణం కొరకు నాటి కాంట్రాక్టర్ 20 ఎంఎం మెటల్ ఏర్పాటు చేసుకున్నారని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని తెలిపారు. ఈ మెటల్ ను గ్రామములో ఉన్న ఒక వ్యక్తి అక్రమంగా తరలించుకు పోతున్నారని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి దీనిపై పూర్తి స్థాయి విచారణ చేస్తే మెటల్ తరలించిపోయిన వ్యక్తిని పట్టుకోవచ్చని తెలిపారు. అధికారులు విచారణకు వస్తే గ్రామస్తుల మందరం అసలు విషయం తెలియజేస్తామని అంటున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** జగ్గంపేట ఇండస్ట్రియల్ ఫీడర్, గోకవరం రోడ్ ఫీడర్, నరేంద్రపట్నం ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జగ్గంపేట విద్యుత్ శాఖ ఈఈ బి. వీరభద్రరావు తెలిపారు. దీంతో గోకవరం రోడ్, బాలాజీనగర్, శ్రీరామ్ నగర్, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, నీలాజలంపేట, నెహ్రూ కాలనీ, టీచర్స్ కాలనీ, టవర్ కాలనీ, గొల్లలగుంట, గుర్రంపాలెం గ్రామాలకు మరియు బోరులకు, మర్రిపాక బోరులకి, చేపల చెరువులకి, వాటర్ వర్క్స్ కి, రామవరం గ్రామానికి, ఆక్వా సర్వీసులకు, కాండ్రేగుల బోరులకు, నరేంద్రపట్నం బోరులకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

## శరవేగంగా నర్సిపూడి, చింతలూరు ఆర్ అండ్ బి రోడ్డు పనులు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 10:**మండలంలోని నర్సిపూడి, చింతలూరు ఆర్ అండ్ బి రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆర్ అండ్ బి డిఈ సూర్యనారాయణ, ఏఈ వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ రహదారి అభివృద్ధికి రూ. 3.85 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ వారంలో ఈ రహదారి పనులు పూర్తవుతాయన్నారు. అనంతరం జొన్నాడ నుంచి మండపేట వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు పనులు జరుగుతాయన్నారు. అయితే ఇదే రహదారిలో ఉన్న గుమ్మిలేరు పరిధికి సంబంధించి సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర రహదారి మరమ్మత్తులకు నిధులు మంజూరు కావలసి ఉందన్నారు. దీనికోసం రూ 1.80 కోట్లు నిధుల మంజూరుకు ఎస్టిమేట్ తయారుచేసి పంపించినట్లు తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే వాటికి పనులు పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ రాయుడు బాబ్జి, మాజీ ఏఎంసీ చైర్మన్ దునే స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 10:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్ మరియు హిస్టరి డెపార్ట్మెంట్స్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ఏలేశ్వరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత ముఖ్య అతిధిగా, ఏలేశ్వరం కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ వి.వి.శివ ప్రసాద్ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. మానవ హక్కుల చట్టం అంటే జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం వంటి ప్రాధమిక హక్కులను రక్షించే చట్టం అని తెలిపారు. ప్రతి విద్యార్థి మానవ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్. బాలరాజు, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ డే నిర్వహించారు.

## ఘనంగా గంగరాజు ప్రమాణ స్వీకారం మహోత్సవం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 10.** నియోజకవర్గంలోని పెంటపాడు మండలం రాచర్ల ప్రాథమిక సహకార సంఘం త్రిమన్ కమిటీ చైర్మన్ గా అడ్డగర్ల గంగరాజు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పలువురు జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకుల పై ఉన్న నమ్మకంతో ఈ పదవిని అప్పగించడం జరిగిందన్నారు. శక్తి వంచన లేకుండా పనిచేసి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం శ్రమించాలన్నారు. ఈ సందర్భంగా గంగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, పెంటపాడు, నల్లజర్ల మండలాల జనసేన అధ్యక్షులు పుల్లా బాబి, కొత్తపల్లి హరిబాబు, ఉన్న మట్ల రమేష్, రాచ మల్ల నాగరాజు, గాజుల గణేష్, సూరిశెట్టి గంగాధర్ కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్రపతి ఫొటో పెట్టించాలి

**ఏపీ ఎస్టి కమిషన్ చైర్మన్ కి ఏపీ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఒ ఫెడరేషన్ వైస్ చైర్మెన్ డా. పరిశిక. అప్పన్నబాబు**



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 10:** ఆంధ్రప్రదేశ్ లోని ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ల ఫొటోలు ఉన్నట్లు గానే భారత రాష్ట్రపతి ఫోటోను కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ అండ్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ పరిశిక అప్పన్న బాబు ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ కి విజ్ఞప్తి చేశారు . బుధవారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ

రాజ్యాంగం లోని ఆర్టికల్ 52 ద్వారా ఎన్నిక కాబడిన దేశంలోనే అత్యున్నత పదవి, దేశ ప్రధమ పౌరులు, సర్వ సైన్యాధిపతి అయిన రాష్ట్రపతి పదవి ఎంతో కీలకం. ఒక గిరిజన మహిళగా సామాన్య స్థాయి నుండి ఉపాధ్యాయుని గా, శాసనసభ్యురాలిగా, రాష్ట్రమంత్రి గా, రాష్ట్ర గవర్నర్ గా సేవలందించి ప్రస్తుతం రాష్ట్రపతి గా పనిచేయు చున్న ఆదివాసీ ముద్దుబిడ్డ, ఆదివాసీలా అశాజ్యోతి రాష్ట్రపతి పదవి పొందిన మొట్ట మొదటి ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్ము ఫొటో ఆదివాసీ లందరికి ఆదర్శంగా యుండే విధంగా ఏజెన్సీ ప్రాంతములోని ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలలో యుండే విధంగా కృషి చేయాలనీ ఏపీ ఎస్టి కమిషన్ చైర్మెన్ సోళ్ల బొజ్జిరెడ్డి కి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల ఏజెన్సీలోని యువత రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకుని తమ బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకుంటారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు .

## అల్లవరం పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన డిఎస్పీ టి.ఎస్ ఆర్ కే ప్రసాద్



**అల్లవరం,పెన్ పవర్, డిసెంబర్ 10:**అల్లవరం పోలీస్ స్టేషన్ రికార్డులను వార్షిక తనిఖీల్లో భాగంగా అమలాపురం డిఎస్పీ టి.ఎస్.ఆర్ కె ప్రసాద్ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.వాహనాలు నడిపే వారు హెల్మెట్ ఉపయోగించేలా వాహన దారులకు అవగాహన కల్పించాలని,ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాసింజర్లను ఎక్కించకుండా,వాహన ప్రమాదాలు జరగకుండా చర్యలు తెలుసుకోవాలని,గంజాయి,సైబర్ నేరాలు,డ్రగ్స్ వంటి వాటిపై ఉక్కుపదం మోపాలని ఎస్సై డి.సంపత్ కుమార్ కు పలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ డి.ప్రశాంత్ కుమార్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానంలో మఖ నక్షత్ర పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 10 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం మఖ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున అమ్మవారి గర్భాలయంలో ఉన్న మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి సుగంధభరితమైన వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, వేద పండితులు ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, నాగదేవర వెంకటశాస్త్రి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.